క్లుప్తంగా

పేదలకు అండగా సీఎం జగన్



గుడ్లవల్లేరు: పేదలకు అండగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని, పెత్తందారులకు అండగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. శేరీ కల్వపూడిలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ, వ్యవసాయ సహకార సంఘ నూతన భవనం, ఆర్బీకే, మైక్రో వాటర్ ఫిల్టర్ల ప్రారంభంతో పాటు సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీఓ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, మాజీ ఎంపీపీ కోగంటి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం సాధ్యం

ముదినేపల్లి రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత జగనన్నతోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని దేవపూడిలో కైకలూరు అసెంబ్లీ, ఏలూరు లోక్‌సభ అభ్యర్థులైన దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్ తరఫున ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎంపీటీసీ సభ్యుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కట్టా మహేష్, పార్టీ నాయకులు మోట్రు ఏసుబాబు, దాసరి నానిబాబు పాల్గొన్నారు.

విజయలక్ష్మికి మొల్ల పురస్కారం

గుడివాడ టౌన్: స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో మహాకవయిత్రి మొల్ల 700వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. టూటౌన్ సీఐ ఎంవీ దుర్గారావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మొల్ల రచించిన రామాయణం ఆమె పేరుతోనే నేటికీ పిలువబడటం ఆమె గొప్పతనమన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక రచయిత నారాయణ విజయలక్ష్మిని మొల్ల సాహితీ పురస్కారం 2024తో ఘనంగా సత్కరించారు. మహిళా వాకర్స్‌క్లబ్ అధ్యక్షురాలు జేవీ కుమారి, గ్రంథాలయాధికారి బీరం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రైస్ ప్లేట్ల వితరణ



మొవ్వ: స్థానిక శ్రీ మండవ కనకయ్య జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్ల కోసం ఆ పాఠశాల పూర్వ హెచ్‌ఎం మండవ లక్ష్మీ నీలవేణి రూ.50 వేలు మంగళవారం అందజేశారు. ఆ పాఠశాల మొదటి బ్యాచ్ విద్యార్థిని, రిటైర్డ్ ఇంజినీర్ మండవ వెంకటరత్నం గౌరవార్థం నగదును పాఠశాల హెచ్‌ఎం సబ్బినేని సాంబశివరావుకి వితరణగా అందజేశారు.

ఆర్బీకే భవనం ప్రారంభం

మోపర్రు(పెదపారుపూడి): పెదపారుపూడి మండలంలోని మోపర్రులో రైతు భరోసా భవనం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సీతాంరాజు రామారావును సన్మానించారు. ఎంపీపీ గోగం సురేష్, తహసీల్దార్ వెంకటమాధవరావు, ఎంపీడీఓ సీతామహాలక్ష్మి, సర్పంచ్ కమాలకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు జాపల్లి శేఖర్, బోయిన శివయ్య పాల్గొన్నారు.

ప్రజాసేవకు అవకాశం కల్పించాలి



నందివాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, తనకు ప్రజా సేవ చేయడానికి లూర్థుమాత, దేవదేవుడైన ఏసుక్రీస్తు మరోసారి అవకాశం కల్పించాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని వెన్ననపూడిలో జరుగుతున్న లూర్థుమాత ఉత్సవాల ముగింపులో మంగళవారం రాత్రి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లూర్థుమాతను దర్శించుకున్నారు. అనంతరం పాస్టర్లు ఎమ్మెల్యే కొడాలి నానిను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1980నుంచి 35ఏళ్ల పాటు నిర్విరామంగా ప్రతి ఏడాదీ క్రమం తప్పకుండా లూర్థుమాత ఉత్సవాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రామ్‌ప్రసాద్, పాలేటి చంటి, ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యురాలు కందుల దుర్గాకుమారి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, నాయకులు కందుల నాగరాజు, తోట నాగరాజు, ధనాల ఫణి, బండి కోటి, వసంత కృష్ణప్రసాద్, లాజర్, చిట్టిబాబు, సుందరరావు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఆయా పార్టీ కార్యాలయాల వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఎమ్మెల్యేలు, నాయకులు ఆవిష్కరించారు. పలుచోట్ల కేక్‌లు కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేశారు.

పామర్రు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా పామర్రులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పోరాటాలే శ్వాసగా, తిరుగులేని నాయకత్వం కల్గిన వైఎస్సార్ సీపీ ప్రజల విశ్వాసంతో అధికారంలో వచ్చిందన్నారు. జగనన్న నాయకత్వాన్ని మరింత బలపర్చే విధంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి సమష్టిగా కృషి చేద్దామన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు కె స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, తలారి మహేష్, పామర్రు సర్పంచ్ కె కస్తూరి, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పీ రాజు, ఎస్ సాంబిరెడ్డి, డీడీ ప్రసాద్, సుబ్రమణ్యం, అప్పిరెడ్డి, సింహాచలం, రాణి, రెడ్డి బాబు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పార్టీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా, పట్టణ, మండల స్థాయి అధ్యక్ష కార్యదర్శులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కార్పొరేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



గుడివాడలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: రాష్ట్ర ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భవించినట్లు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకురాలు దూలం స్వాతి అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. దేవపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించగా ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు, దూలం స్వాతి పాల్గొని మాట్లాడారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, సొసైటీ అధ్యక్షుడు కట్టా మహేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు పాల్గొన్నారు.



వేల్పూరులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్

సుపరిపాలన సీఎం జగన్‌తోనే సాధ్యం

పమిడిముక్కల: సుపరిపాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వేల్పూరులో గ్రామంలో పార్టీ నాయకులు తిరుమలశెట్టి బోసుబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు పంచారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో పేదలకు ఎమ్మెల్యే ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. జగనన్న కాలనీలో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ముళ్లపూడి, ఐనంపూడి, హనుమంతపురం గ్రామాల్లో గడప గడపకు నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు మహేష్, సీతారామయ్య, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, సర్పంచ్‌లు రత్నం దిలీప్‌కుమార్, అంజిబాబు, బేబి, రాంబాబు, నాగేశ్వరమ్మ, ఏఈ శరాబందిరాజు, ఈఓఆర్డీ కొండేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కైకలూరులో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ తదితరులు

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అన్నీ కలిసి వచ్చినా వైఎస్సార్ సీపీని ఏమీ చేయలేరని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పెదపారుపూడి సెంటర్‌లో మంగళవారం వైఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ గోగం సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



దేవపూడిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పేదల కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ సీపీ

కైకలూరు: పేదల సంక్షేమమే పరమావధిగా పుట్టిన పార్టీ వైఎస్సార్ సీపీ అని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో అందరం పాలు పంచుకుందామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మంగళవారం కైకలూరు పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఏలూరు జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజయ్ కుమార్, ఎంపీపీలు అడవి కృష్ణ, వెంకట పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, రామిశెట్టి సత్యనారాయణ, చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీలు బేబీ, ముంగర విజయ నిర్మల, బొర్రా సత్యవతి, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పురోభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: మహిల ఆర్థిక పురోభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని, రానున్న ఎన్నికల్లో మహిళలందరూ జగన్‌ను ఆదరించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో వైఎస్సార్ చేయూత కార్యక్రమం నాలుగోవిడత మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మహిళలకు చేయూత చెక్కును అందించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 3,760 మంది డ్వాక్రా మహిళల ఖాతాల్లో రూ.7.05కోట్ల నగదును జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, రత్నకుమారి, నాగమల్లేశ్వరరావు, మహేష్, రాజ్యలక్ష్మి, సర్పంచ్ కస్తూరి, ఉప సర్పంచ్ బాలవెంకటేశ్వరరెడ్డి, నాయకులు వెంకటేశ్వరరావు, డీడీ ప్రసాద్, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ

పామర్రు: జగనన్న కాలనీల్లోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మంగళవారం ఇళ్ల స్థల పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని 25 గ్రామాల్లో 1,168 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేశామని తెలిపారు. తహసీల్దార్ శ్రీ పల్లవి, ఇన్‌చార్జి ఆర్‌ఐ పీ లావణ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు నిరుపమానం

పామర్రు: వలంటీర్ల చేస్తున్న సేవలు నిరుపమానం అని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక ఏఎంసీలో మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వలంటీర్లకు సేవా రత్న ఐదుగురుకి, మిగిలిన వారికి సేవా మిత్ర అవార్డులను అందజేసినట్లు పేర్కొన్నారు. ఎంపీపీ అశోక్, జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి పాల్గొన్నారు.



పామర్రులో వైఎస్సార్ చేయూత చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

మహిళ సంక్షేమానికి చేయూత

పెదపారుపూడి: మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం నాలుగో విడత చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో సుమారు 2,050 మందికి రూ.3.84 కోట్లు వారి ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పెదపారుపూడిలో రిజిస్ట్రేషన్ చేసి ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ సురేష్, పామర్రు మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఈవీఎంల రిసెప్షన్ సెంటర్‌గా పామర్రు ఏఎంసీ



పామర్రు: రానున్న ఎన్నికలకు నిర్వహించే ఈవీఎం యంత్రాలను భద్ర పరిచేందుకు పామర్రు వ్యవసాయ మార్కెట్ యార్డు స్థలం అనుకూల మైన ప్రాంతంగా గుర్తించామని కృష్ణా జిల్లా కలెక్టర్ పీ రాజాబాబు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని రిసెప్షన్ అండ్ డిస్ ప్యాచ్ సెంటర్‌గా ఎంపిక చేసిన ప్రాంతాలను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఈవీఎంలు అన్నీ ఇక్కడికి చేరుస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఇక్కడ నుంచే ఈవీఎంలను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ ఎన్నికల ఆర్వో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీ పల్లవి, ఎంపీడీఓ భారతి, డీఎస్పీ శ్రీకాంత్, సీఐ సుభాకర్, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈవీఎంలు భద్రపరిచేందుకు పటిష్ట చర్యలు

గుడివాడరూరల్: రానున్న ఎన్నికలకు సంబంధించి ముందస్తుగానే అన్ని చర్యలు చేపడుతున్నామని, దీనిలో భాగంగానే ఈవీఎంలను భద్రపరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గుడివాడ మార్కెట్‌యార్డ్‌లో ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల మెటీరియల్, డిస్ట్రిబ్యూషన్, డిస్పాచ్, రిసెప్షన్‌గా ఏర్పాటు చేయనున్న కేంద్రాలను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అజ్మీతో కలసి మంగళవారం పరిశీలించారు. తొలుత మార్కెట్‌యార్డ్‌లోని అన్ని గదులను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గుడివాడ ఆర్డీఓ పి.పద్మావతికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్‌శాఖ కూడా అన్ని చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ ఎంవీ దుర్గారావు, ఎలక్షన్ డీటీ లోవరాజు, ఆర్‌ఐ నాగబాబు పాల్గొన్నారు.

‘గుడ్ మార్నింగ్ కైకలూరు’కు విశేష స్పందన

కైకలూరు: ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజల సమస్యలను అడిగి అక్కడికక్కడే పరిష్కరించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ప్రారంభించిన గుడ్ మార్నింగ్ కార్యక్రమం మంగళవారానికి పదో రోజుకు చేరుకుంది. కై కలూరు పంచాయతీ 6, 7 వార్డుల్లో ఎమ్మెల్యే డీఎన్నార్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కటూరి సుబ్బారావు అనే వృద్ధుడు ఇటీవల చేతికి ఆపరేషన్ చేయించుకోవడంతో ఎమ్మెల్యే ఆయనను పరామర్శించారు. ఆరోగ్యశ్రీ పథకం ఆదుకుందని ఆ వృద్ధుడు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.25 లక్షల వరకూ వైద్యం అందించే విధంగా ఆరోగ్యశ్రీ కార్డులను సీఎం అందించారన్నారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ రఫీ, నాయకులు కొండరాజు, బూరుబోయిన మోహనరావు, ముంగి శ్యామలరావు, ఏసుకుమార్, పంజా నాగు, గాలిబ్‌బాబు, సమయం అంజి, తోట మహేష్, తులశి పూర్ణ, నిమ్మల సాయి, మహమ్మద్ జబీవుల్లా, ఫిర్దోస్‌ఖాన్, బందా నారాయణ, లాజరు పాల్గొన్నారు.

ఒన్ స్టేషన్–ఒన్ ప్రొడక్ట్ దుకాణం ప్రారంభం

కై కలూరు: ఆధునికీకరించిన ఇండియన్ రైల్వేస్‌లో భాగంగా ఒన్ స్టేషన్–ఒన్ ప్రొడక్టు దుకాణాన్ని కైకలూరు రైల్వేస్టేషన్‌లో వర్చువల్ విధానంలో ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) హాజరయ్యారు. ప్రధాని ప్రసంగాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా తిలకించారు. కైకలూరు డ్వాక్రా సంఘ సభ్యురాలు శిరీషాకు చెందిన ఒన్ స్టేషన్–ఒన్ ప్రొడక్టు దుకాణంలో వస్తువులను పలువురు కొనుగోలు చేశారు. స్థానిక ప్రాంత విక్రయాల వల్ల మహిళలు ఆర్థికంగా బలపడతారని ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి వేంపాటి విష్ణూరావు మాట్లాడుతూ మోదీ సర్కార్ గ్యారంటీ పేరుతో దేశ వ్యాప్తంగా బీజేపీ పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకటరామప్రసాద్, రైల్వేశాఖ అసిస్టెంటు డివిజనల్ మెకానికల్ ఇంజినీరు ఉదయ్ భాస్కర్, సీనియర్ సెక్షన్ ఇంజినీరు ధర్మారావుచౌదరి, గుడివాడ చీఫ్ కమర్షియల్ ఇంజినీర్ భగవాన్ నాయక్, స్టేషన్ సూపరింటెండెంటు జిలానీ పాల్గొన్నారు.



వృద్ధుడి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ప్రజలే సైనికులుగా కదలాలి

కైకలూరు: ప్రజలే సైనికులుగా కదలివచ్చి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. తామరకొల్లులో ప్రజా ఆశీర్వాద యాత్ర మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ భట్రాజు శివాజీ ఆధ్వర్యంలో నాయకులకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఏలూరు పార్లమెంటు పార్టీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కులాలు, మతాలు చూడకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలన్నారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.


పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

మండవల్లి: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండవల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మంగళవారం 4వ విడత వైఎస్సార్ చేయూత విడుదల కార్యక్రమంలో పాల్గొని రూ. 9,71,66,000 నమూనా చెక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా సేవలు అందజేస్తున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను దీవించి రాబోయే ఎన్నికలలో ఘన విజయాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు విజయనిర్మల, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, వైస్ ఎంపీపీ అగస్తి ఆదివిష్ణు, నాయకులు సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్ మెండా ఝూన్సీ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు యేసుమరియమ్మ, సర్పంచ్ ఇమ్మడి అన్నమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష వితరణ



గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని భీమేశ్వరస్వామి వారి దేవస్థానం (పెద్ద శివాలయం)లో నూతనంగా నిర్మిస్తున్న రాజగోపుర నిర్మాణానికి భక్తులు రూ. లక్ష వితరణగా ఇచ్చారు. ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చేతుల మీదుగా పట్టణానికి చెందిన వ్యాపారి ఎర్రంశెట్టి రమేష్ అనే భక్తుడు తన తండ్రి మురళి జ్ఞాపకార్థం మంగళవారం ఈ వితరణ అందజేశారు. ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం, ఆలయ కమిటీ చైర్మన్ పంచకర్ల వెంకట్, అభివృద్ధి కమిటీ చైర్మన్ హరిరాంబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలో అభివృద్ధి వేగవంతం

కై కలూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి వేగవంతమైందని ఏలూరు జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. కైకలూరు బైపాస్ రోడ్డు నుంచి వైఎస్సార్ నగర్ వరకు రూ.1.60 కోట్ల అంచనాతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)తో కలిసి మంగళవారం ప్రారంభించారు. జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో ముందుంటున్నారన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు.

విద్యుత్‌శాఖ విజిలెన్స్ దాడులు

గుడివాడ టౌన్: గుడివాడ అర్బన్ మండలం డి-1 సెక్షన్ పరిధిలో విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. వినియోగదారులకు సంబంధించిన గృహాలు, వాణిజ్య సముదాయాలలో 52 బృందాలు తనిఖీలు చేయగా 253 గృహాలకు 6 వాణిజ్య సర్వీసులకు అదనపు లోడ్ 398 కేవీ, అనుమతులు లేకుండా 3 సర్వీసులు, గృహ సర్వీసులుగా కనెక్షన్ తీసుకుని వాణిజ్య ఉపయోగాలకు వాడుతున్న సర్వీసులకు సంబంధించి జరిమానాలు విధించారు. ఇందుకుగాను మొత్తం రూ. 7 లక్షల 94 వేలు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. విజిలెన్స్ తనిఖీల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్.రవికిషోర్ మాట్లాడుతూ విద్యుత్ చౌర్యం నేరమని దానికి పాల్పడిన వారికి తొలుత జరిమానా మరోసారి పాల్పడితే జైలుశిక్ష ఉంటుందని హెచ్చరించారు. విద్యుత్ చౌర్యం జరిగినట్లు గ్రహిస్తే 94408 12362, 94408 12363కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేశ్వర్లు, డి-1 ఏఈఈ ఉష పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

జగనన్న సురక్షతో ఎంతో మేలు

తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని తోట్లవల్లూరు సర్పంచ్ పెనుమత్స రాధిక అన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 వైద్య శిబిరం మంగళవారం జరిగింది. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలో 323 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని ఎంపీడీఓ సత్యనారాయణ, తహసీల్దార్ కుసుమ కుమారి పరిశీలించారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ధ్యేయం

గుడివాడరూరల్: పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని గుడివాడ మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్ పేర్కొన్నారు. మండలంలోని లింగవరం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఎంపీపీ గద్దె పుష్పరాణితో కలసి ఆమె ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి దీప్తి మాట్లాడుతూ 450మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు గద్దే రాము, పంచాయతీ కార్యదర్శి అనూల పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్త నియామకం

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆలయ కమిటీలో ఎనిమిది మంది సభ్యులతో పాటు ఖాళీగా ఉన్న మరొక ధర్మకర్త స్థానంలో మంగళవారం నియామకం జరిగింది. వేమవరానికి చెందిన యార్లగడ్డ లక్ష్మి ధర్మకర్తగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన ధర్మకర్తకు ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపితో పాటు ధర్మకర్తలు అభినందనలు తెలిపారు.

భైరవపట్నంలో ‘పోషణ పక్వాడ’

మండవల్లి: భైరవపట్నం అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈసీసీఈ డే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం తదితర సదుపాయాలు మెరుగ్గా కల్పిస్తోందన్నారు. సూపర్‌వైజర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే వైఎస్సార్ సీపీ పాలన

కలిదిండి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారమైందని, సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన వచ్చిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు శ్రీఅనుపమ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం భాగంగా మంగళవారం పెదలంకలో స్థానిక నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్ పాల్గొన్నారు.

పరీక్షలకు ప్రణాళికబద్ధంగా సిద్ధం కావాలి

కలిదిండి: పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ప్రణాళిక బద్ధంగా సిద్ధమైతే విజయం సాధించవచ్చని ఎస్ విజయకుమార్ తెలిపారు. మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడినాడ హైస్కూల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు మంగళవారం అందజేశారు.

ఘనంగా పాలకవర్గ ప్రమాణ స్వీకారాలు



భీమేశ్వరస్వామి దేవస్థాన పాలకవర్గంతో ఎమ్మెల్యే కొడాలి నాని



నాగన్నసత్రం పాలకవర్గంతో ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న భీమేశ్వరస్వామి దేవస్థానం, నాగన్నసత్రం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం, సత్రం ట్రస్టీలు నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. భీమేశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి అధ్యక్షుడిగా పంచకర్ల వెంకట్, నాగన్న బ్రాహ్మణ అన్నదాన సత్రం అధ్యక్షుడిగా నందూరి ఉమాశంకర్‌తోపాటు రెండు పాలవర్గాల కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, సింగిరెడ్డి గగారిన్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నరసింహరావు, కనకబాబు, సూర్యప్రకాశరావు, వెంకటలక్ష్మీకుమారి, భాస్కరరావు, సూర్యప్రభ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన 10 పరీక్షపత్రాలు

కూచిపూడి(మొవ్వ): పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న నేపథ్యంలో ప్రశ్నపత్రాల సెట్లు మంగళవారం కూచిపూడి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. మొవ్వ మండలంలోని కూచిపూడి, పెడసనగల్లు, మొవ్వ-ఏ, మొవ్వ-బీ, కోసూరు, కాజ కేంద్రాలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో భద్రపరచగా నిడుమలు పరీక్ష కేంద్రానికి సంబంధించిన పరీక్ష పత్రాలు గూడూరు పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు.

ఘనంగా పెద్దింట్లమ్మ జాతర

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతర మంగళవారం రెండో రోజు ఘనంగా జరిగింది. జలదుర్గ సమేత పెద్దింటి అమ్మకు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, పంచ ఫల రసాభిషేకం, నూతన వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, కలశ పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ప్రసాద వితరణకు భుజబలపట్నం గ్రామానికి చెందిన సయ్యపురాజు గుర్రాజు, జానకి దంపతులు దాతలుగా వ్యవహరించారు. కోలాటం, కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ గోపాలరావు భక్తులకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.